

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 287 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 28-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## కాంగ్రెస్ వైపే తెలంగాణ యువత

**- బీఆర్ఎస్‌కు దూరంగా నవతరం.. బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదు - 'సంఘటన్ సృజన్' సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి - ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచన - తెలంగాణలో పార్టీ పరిస్థితి బాగుందంటూ కితాబు! - కాంగ్రెస్ వైపే తెలంగాణ యువత**



**న్యూఢిల్లీ, జులై 27 (వన్‌నేషన్):** తెలంగాణలో యువత కాంగ్రెస్ వైపే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పార్టీ అధిష్ఠానానికి తెలిపారు. బీఆర్ఎసకు వారు పూర్తిగా దూరవుతున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో ఉన్న రాజకీయ, సామాజిక వాతారవణాన్ని బట్టి యువత బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదన్నారు. ఏఐసీసీ చేపట్టిన 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. సీఎంతోపాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో తెలంగాణలో పార్టీ పరిస్థితిపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రస్తుత తరుణంలో యువతను, విద్యార్థులను కాంగ్రెస్ కు అనుకూలంగా మలచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలని, ఖాళీగా ఉన్న డీసీసీలను భర్తీ చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ సమయంలో పార్టీ నేతలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ ఓటర్లను తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి పటిష్ఠంగానే ఉందని వేణుగోపాల్ కితాబిచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో యువత పెద్దఎత్తున అనుకూలంగా ఉన్నారని చెప్పినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీలో సీజేపీ ధర్నా జరిగినప్పుడు వారికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం ర్యాలీ నిర్వహించిన విషయాన్ని తెలిపారు. యువతకు 21 ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. కాగా, తెలంగాణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమా వేశం బుధవారం ఢిల్లీలో జరగనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు బి.మహే శ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు తాను, సమన్వయ కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, సీతక్క సహా అందరూ హాజరవుతారన్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో ఎస్ఐఆర్ అంశంపై ఈ సమావేశంలో మరోసారి సమగ్రంగా సమీక్షించనున్నట్లు చెప్పారు.


## శక్తివంతమైన పనితీరు...

**సరికొత్త సాంకేతికతతో మారుతి సుజుకి నూతన బ్రెజ్జా టర్బో బూస్టర్ జెట్ సినీనటి అనన్య నాగళ్ల చేత ఆవిష్కరణ**



**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** దేశంలోనే అగ్రగామి మారుతి సుజుకి డీలర్ సంస్థ వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతికత, శక్తివంతమైన పనితీరు, అధునాతన భద్రతా ప్రమాణాలతో రూపొందించిన లినూతన బ్రెజ్జా టర్బో బూస్టర్జెట్‌లి వాహనాన్ని హైదరాబాద్లోని బేగంపేట షోరూమ్లో ఘనంగా ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి అనన్య నాగళ్ల ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు. మారుతి సుజుకి ఇండియా వాణిజ్య విభాగాధిపతి లిసురేష్ బాబు, ప్రాంతీయ మేనేజర్ లిలిజి. పార్థిబన్‌లి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వరుణ్ మోటార్స్ కార్యనిర్వాహక సంచాలకుడు లివి.ఆర్.సి. రాజు, ప్రధాన జనరల్ మేనేజర్ లిలిఎస్. కౌశిక్, జనరల్ మేనేజర్ లిలికె. కృష్ణ కుమార్‌లి, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కాంపాక్ట్ ఎస్యూవీగా గుర్తింపు పొందిన లిబ్రెజ్జాలికు మరింత శక్తివంతమైన టర్బో బూస్టర్జెట్ ఇంజిన్ను జోడిస్తూ యువత అభిరుచులకు అనుగుణంగా ఈ కొత్త మోడల్ను రూపొందించారు. ఆకర్షణీయమైన రూపకల్పన, వేగవంతమైన పనితీరు, సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభూతిని అందించేలా ఈ వాహనాన్ని అభివృద్ధి చేశారు. కొత్త బ్రెజ్జా ముందు భాగంలో ప్రత్యేక గ్రిల్, ఆధునిక బంపర్, కొత్త అలాయ్ వీల్స్, ప్రత్యేక టర్బో గుర్తింపుతో మరింత ఆకర్షణీయమైన రూపాన్ని సంతరించుకుంది. శక్తివంతమైన ఎస్యూవీ రూపకల్పనతో పాటు రహదారిపై ప్రత్యేక గుర్తింపును కల్పించేలా దీనిని తీర్చిదిద్దారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఐదు నక్షత్రాల భద్రతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ వాహనంలో లిబ్లైండ్ స్పాట్ హెచ్చరిక వ్యవస్థ, లేన్ మార్పు హెచ్చరిక, వెనుకవైపు వాహనాల హెచ్చరిక, టైర్ గాలి ఒత్తిడి పర్యవేక్షణ వ్యవస్థ, అత్యవసర బ్రేకింగ్ సంకేతం, 360 డిగ్రీల కెమెరా వ్యవస్థ వంటి అధునాతన భద్రతా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

## చీకటి మాటున తెలుగు తమ్ముళ్ల గరుసు దందా..!



**హైదరాబాద్, జులై 27 (వన్ నేషన్):** నంద వరం మండలం గంగ వరం గ్రామ సమీ పంలోని రాళ్లగుట్ట ప్రాంతంలో రాత్రి వేళల్లో భారీ ఎత్తున గరుసు అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. సుమారు రాత్రి 10:30 గంటల నుంచి, టిప్పర్ల ద్వారా గరుసును తరలిస్తూ విక్రయిస్తున్నారు. ఈ అక్రమ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలను సేకరించి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తోంది.

**మా డిమాండ్లు:**

అక్రమ గరుసు తవ్వకాలు, రవాణాకు పాల్పడుతున్న వారిపై వెంటనే విచారణ చేపట్టాలి. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి. ఈ తవ్వకాలకు సంబంధించి చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? ఉంటే వాటి వివరాలను ప్రజలకు వెల్లడించాలి. అనుమతులు లేకపోతే, అధికారుల నిర్లక్ష్యమా? లేక అక్రమాలకు అండగా నిలిచారా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి. ప్రభుత్వ భూములు, సహజ వనరులను కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకోవడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ప్రజా సంపదను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ఈ కథనం వెలుగులోకి వచ్చిన అనంతరం కూడా అక్రమ గరుసు రవాణాను నిలిపివేయకపోతే, ప్రజా ప్రయోజనాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడి చేసి ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం. ప్రజా సంపదను కాపాడండి... అక్రమ గరుసు మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోండి!

## ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన బీవీ.మోహన్ రెడ్డి..!!

**- అశ్రునయనాల మధ్య మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డికి ఘన నివాళులు.. - ఉలిందకొండ ఘాట్ వద్ద పుష్పాంజలి - బీవీ మోహన్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజాసేవకు ఎమ్మెల్యే సంకల్పం.. - ఎమ్మిగనూరులో నివాళి సభ.. - ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ల పంపిణీ..**



**ఎమ్మిగనూరు:జూలై 27 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ఎమ్మిగనూరు అభివృద్ధికి విశేష కృషి చేసిన దివంగత మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బీవీ మోహన్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు.ఆయన తనయుడు,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బీవీ మోహన్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.ఉదయం స్వగ్రామమైన ఉలిందకొండలోని స్వర్గీయ బీవీ.మోహన్ రెడ్డి ఘాట్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు,ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి,కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీవీ మోహన్ రెడ్డి ప్రజాసేవలు, రాజకీయ ప్రస్థానం, ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప కూడలిలో ఏర్పాటు చేసిన నివాళి సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

## నాపై జరుగుతున్నది రాజకీయ కుట్ర: జెన్న రాజు

**తనపై వస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండించిన బోడుప్పల్ కాంగ్రెస్ యువ నాయకుడు**



**బోడుప్పల్ /జులై 27 /వన్ నేషన్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో తనపై జరుగుతున్నది రాజకీయ కుట్ర అని కాంగ్రెస్ యువ నాయకుడు జెన్న రాజు ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, పోలీసులపై ఒత్తిడి తెచ్చి తనపై తప్పుడు కేసులు నమోదు చేయించారని పేర్కొన్నారు. గత నెలలో జరిగిన ఒక గొడవకు తనకు ఎటువంటి సంబంధం లేదని, ఆ విష యాన్ని తాను అప్పట్లోనే స్పష్టం చేశానని జెన్న రాజు గుర్తుచేశారు. దేవేందర్ నగర్ కాలనీలో 65 ఏళ్ల వృద్ధుడు యాకయ్యకు, గృహప్రవేశం ఇంటి యజ మానికి మధ్య జరిగిన గొడవ అసలు కారణమని, దీనిపై నిజాయితీగా ఎవరూ మాట్లాడటం లేదని ఆయన విమర్శించా రు. గొడవ జరి గిన సమయానికి సంబంధిం చిన సీసీటీవీ ఫుటేజీలను బయట పెట్టాలని సవాల్ విసిరారు. ఒక బెల్ట్ షాపు యజమాని, తనపై కక్ష కట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నా రని, నిజాలు బయటపడితే సదరు బెల్ట్ షాపుల బాగో తం వెలుగులోకి వస్తుందని ఆయన ఆరోపించారు. దేవేందర్ నగర్ పేరుతో అఖిలపక్ష సమావేశం ఏర్పా టు చేసినా, అందులో స్థాని క కాలనీవాసులు ఎవరూ లేరని, బయటి ప్రాంతాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారని ఆయన విమర్శిం చారు. కబ్జాలు, అక్రమాలకు పాల్పడిన వారే నేడు నీతు లు చెబుతున్నారని మండి పడ్డారు.

## ఏఎస్ రావు నగర్లో వాక్య సిల్వర్ షోరూంను ముఖ్య అతిథిగా హాజరై

# ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్





**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు మల్కాజ్ గిరి నియోజకవర్గం ఏఎస్‌ఈవు నగర్ వాక్య సిల్వర్ షోరూం ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు షోరూం యజమానులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని చెప్పారు. అంతేకాకుండా కస్టమర్లకి నాణ్యమైన వస్తువుల అందిస్తూ వారి మన్ననలు పొందాలని హైదరాబాదులో ఇలాంటి ఎన్నో బ్రాంచీలు ఆవిష్కరించాలని శ్రీ గణేష్ ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో బ్రాంచి యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో భారత్‌లో మొట్టమొదటి 'అడ్వాన్స్‌డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్స్టిట్యూషన్' ప్రారంభం

### - 'హ్యాపీ ఫీట్' ప్రజా అవగాహన ఉద్యమం కూడా...

**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** భారతదేశంలో గాయాల మానడం, కాళ్ల రక్షణ విభాగంలో ఒక కీలకమైన ఘట్టం నమోదైంది. భారత్‌లోనే మొట్టమొదటి 'అడ్వాన్స్‌డ్ ఊండ్ హీలింగ్ అండ్ లింబ్ సాల్వేజ్ ఇన్స్టిట్యూషన్'ను హైదరాబాద్‌లోని మూసారాంబాగ్‌లో హర్యానా, హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. 'హ్యాపీ ఫీట్' అనే ప్రజా






అవగాహన క్యాంపెయిన్ కూడా ఆరంభమైంది. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ ఊండ్ సర్జన్ క్లినిక్స్ ఛైర్మన్, ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ (తెలంగాణ చాప్టర్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి మాట్లాడుతూ వైద్య రంగంలో ఎంతో నిర్లక్ష్యానికి గురవుతున్న అధునాతన పాద సంరక్షణ, కాళ్ల పరిరక్షణ రంగంలో పునరుద్ధరణ, పునరుజ్జీవనం, పునరుత్పత్తి లక్ష్యంగా ఇది పని చేయనుందన్నారు. మా క్లినిక్‌కి వచ్చే ప్రతి రోగి కేవలం ఒక గాయంతో మాత్రమే రారన్నారు. వారి ఆశలు, బాధ్యతలు, స్వతంత్రంగా జీవించాలనే కోరికతో వస్తారన్నారు. ఒక అవయవాన్ని కాపాడటం అంటే కేవలం శరీరాకృతిని నిలబెట్టడం మాత్రమే కాదన్నారు. అది వారి కదలికను, ఆత్మగౌరవాన్ని, జీవిత నాణ్యతను కాపాడటం అన్నారు. అడ్వాన్స్‌డ్ ఊండ్ హీలింగ్ క్లినిక్స్ గాయాల చికిత్సలో ఆవిష్కరణలు, మానవత్వం, నైపుణ్యాల పట్ల మాకున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రజారోగ్యంలో అలసత్వానికి గురవుతున్న అంశాలలో ఒకటైన పాద సంరక్షణపై అవగాహన పెంచేందుకు 'హ్యాపీ ఫీట్' ప్రచారం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా డయాబెటిక్ ఫుట్ ముందస్తు పరీక్షలు, ఫుట్ అల్సర్ల నివారణ, రోజువారీ పాద సంరక్షణ పద్ధతులు, ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం, తగిన సమయంలో వైద్యం అందించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు. గాయాలను నిర్లక్ష్యం చేయడం, మధుమేహ పాద సమస్యల వల్ల భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోగులు తమ కాళ్లను కోల్పోతున్నారు. అయితే, ముందస్తుగా వ్యాధిని గుర్తించడం, చికిత్సలు అందించడం, సమన్వయంతో కూడిన వివిధ విభాగాల వైద్య రక్షణ ద్వారా ఈ అవచ్ఛేదనాల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ కాపాడవచ్చు. భారతదేశంలో మధుమేహంతో జీవిస్తున్న వారి సంఖ్య 10 కోట్లకు పైగా ఉంది. తెలంగాణ మధుమేహ వ్యాప్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాల్లో ఒకటి. దాదాపు 24.5 లక్షల మందికి ఈ వ్యాధి నిర్ధారణ కాగా, పరీక్షించిన వారిలో సుమారు 14 శాతం మందికి డయాబెటిస్ ఉన్నట్లు తేలింది. హైదరాబాద్, తెలుగు రాష్ట్రాలు మధుమేహానికి ప్రధాన హాట్‌స్పాట్‌లుగా గుర్తింపు పొందాయి. ఇక్కడ డయాబెటిక్ ఫుట్ వ్యాధులు, కాళ్లను తొలగించాల్సి వచ్చే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల భారం క్రమంగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. మధుమేహం ఉన్న ప్రతి నలుగురిలో ఒకరు తమ జీవితకాలంలో 'ఫుట్ అల్సర్' (పాదాలపై మానని పుండ్లు) బారిన పడే అవకాశం ఉంది. ముందస్తు పరీక్షలు, సరైన సమయంలో వైద్యులను సంప్రదించడం, ప్రత్యేక కాళ్ల రక్షణ చికిత్స ద్వారా మధుమేహం వల్ల జరిగే కాళ్ల తొలగింపుల్లో 85 శాతం వరకు నివారించవచ్చు. ఏడబ్ల్యుహెచ్ క్లినిక్స్ గత మూడేళ్లలో వివిధ విభాగాల లింబ్ సాల్వేజ్ సంరక్షణ ద్వారా ఇప్పటివరకు 1,100 పైగా కాళ్లను తొలగింపు గురికాకుండా కాపాడింది. ఏడబ్ల్యుహెచ్ క్లినిక్స్ అధునాతన లింబ్ సాల్వేజ్ (కాళ్ల రక్షణ), డయాబెటిక్ ఫుట్ మేనేజ్‌మెంట్, మానని సంక్లిష్ట గాయాల చికిత్స, కాలిన గాయాల పునర్నిర్మాణం, తీవ్ర గాయాల వల్ల ఏర్పడే పుండ్లు, బెడ్ సోర్స్ (పడుకునే ఉండటం వల్ల వచ్చే పుండ్లు) వంటి ప్రెజర్ గాయాలు, వీనస్, ఆర్టీరియల్ అల్సర్లు, శస్త్రచికిత్స తర్వాతి గాయాల కాంప్లికేషన్లు, ఆస్టియోమైలిటిస్ (ఎముక ఇన్ఫెక్షన్), సంక్లిష్టమైన కాళ్ల ఇన్ఫెక్షన్లు, రీజెనరేటివ్ మెడిసిన్, ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా, థెరపీ, స్టెమ్ సెల్ చికిత్సలు, అడ్వాన్స్‌డ్ బయోలాజికల్ ఊండ్ కేర్, సర్జికల్ డిబ్రైడ్‌మెంట్, స్కిన్ గ్రాఫ్టింగ్, రీకన్‌స్ట్రక్టివ్ విధానాలతో సహా అనేక రకాల ప్రత్యేక వైద్య సేవలను అందిస్తుంది. ఈ సంస్థ హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ, నెగెటివ్ ప్రెజర్ ఊండ్ థెరపీ, అధునాతన డ్రెస్సింగ్ సాంకేతికతలు, ఫుట్ ప్రెజర్ అండ్ గేట్ అనాలిసిస్ (పాదాల ఒత్తిడి, నడక విశ్లేషణ), ముందస్తు పాద సంరక్షణ సేవలు (ప్రైవెంటివ్ పోడియాట్రీ), పునరావాసం, ఫంక్షనల్ రికవరీ ప్రోగ్రామ్‌ల వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంది. ఇది అధునాతన గాయాల మానడం, కాళ్ల పరిరక్షణకు ప్రత్యేకంగా అంకితమైన దేశంలోని అత్యంత సమగ్రమైన కేంద్రాలలో ఒకటిగా నిలుస్తుంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# ట్రావెల్స్ రంగాన్ని ఆదుకోవాలి

### -రవాణా, పర్యాటక శాఖ మంత్రులను కోరిన బస్ ఓనర్ల అసోసియేషన్ - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంలతో చర్చించి 4 రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం: మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ



**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** తెలంగాణ టూర్స్ & ట్రావెల్స్ బస్ ఓనర్ల అసోసియేషన్ ప్రతినిధులు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలు, డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రతినిధి నరసింహారెడ్డి మరియు ఇతర బస్ యజమానులు బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ కమిషనర్‌లను కలిసి తమ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కూడా కలిసి తమ వినతిపత్రాన్ని సమర్పించారు.

### ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మంత్రుల ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు ఇవే:

సింగిల్ డిస్ట్రిక్ట్ పర్మిట్: ప్రస్తుతం ఉన్న సింగిల్ డిస్ట్రిక్ట్ పర్మిట్ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలి. పీఆర్ కోడ్ రేషియో: PR code కు రేషియోగా ఉన్న MF-Go ను తక్షణమే రద్దు చేయాలి.

రెసిప్రోకల్ అగ్రిమెంట్: రవాణా సౌలభ్యం కోసం తెలుగు ఇరు రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) మధ్య "రెసిప్రోకల్" ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి.

ఆల్ తెలంగాణ పర్మిట్: రాష్ట్రవ్యాప్తంగా 'ఆల్ తెలంగాణ పర్మిట్' ఇస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ దాంతో పాటు సింగిల్ డిస్ట్రిక్ట్ పర్మిట్‌ను కూడా తప్పనిసరిగా కొనసాగించాలి.

గ్రీన్ టాక్స్ తగ్గింపు: భారం అవుతున్న గ్రీన్ టాక్స్‌ను గణనీయంగా తగ్గించాలి.

ప్రత్యేక బోర్డు ఏర్పాటు: రవాణా రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారికంగా ఒక 'ప్రత్యేక బోర్డు'ను ఏర్పాటు చేయాలి.

### మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూల హామీ:

అసోసియేషన్ విన్నపాన్ని సావధానంగా విన్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దీనిపై సానుకూలంగా స్పందించారు. రాబోయే నాలుగు రోజుల్లో ఈ అంశాలన్నింటినీ గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకువెళ్లి చర్చిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులను ముఖ్యమంత్రితో నేరుగా సమావేశపరిచి, సమస్యల శాశ్వత పరిష్కారానికి తదుపరి చర్చలు జరుపుతామని మంత్రి భరోసా ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారానికి మంత్రులు సానుకూలంగా స్పందించడం పట్ల అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మరియు బస్ యజమానులు హర్షం వ్యక్తం చేశారు

# భారతీయ కళలతో సమాజాభివృద్ధి



### - అంతర్జాతీయ భారతీయ సంగీత నృత్య సదస్సు దిగ్విజయం

**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** భారతీయ కళలు సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యాన్ని ఒకే వేదికపై చూపించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సంగీత నృత్య సదస్సును నిర్వహించినట్లు విపంచి సంస్థ అధ్యక్షులు మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు త్రిపురనేని తెలిపారు. రెండు రోజుల సదస్సు దిగ్విజయం అయ్యిందని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు అద్భుత ప్రదర్శనలు, అభినయ ఉపన్యాసాలు చేశారని అభినందించారు. విపంచి సంస్థ 10వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శిల్పకళా వేదికలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు ఆదివారం ఘనంగా ముగిసింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పలువురు కళాకారులు పరిశోధకులను సత్కరించారు. ముగింపు సభలో డాక్టర్ రాజారావు త్రిపురనేని మాట్లాడుతూ కళలు మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను ఇస్తాయని, కళల పట్ల యువతను ఆకర్షించాలనే అంతర్జాతీయ సదస్సు లక్ష్యం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కళలతో సమాజాభివృద్ధి జరుగుతుందని, కళా సంపదను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొలుత హైదరాబాద్ కు చెందిన ప్రముఖ భరత నాట్యం గురు డాక్టర్ హరి మంగళంపల్లి తన ఐదుగురు కుమార్తెలు హరిణి, హన్సిక, హంసిక, స్వాంతమయి, విశాఖ లతో కలసి చేసిన భరత నృత్యాంశాలు అలరించాయి. నాట్యగురు నేహా సింగ్ చేసిన నాట్యం ఆకట్టుకుంది. 32 మంది ఆరభి మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు కళారత్న డాక్టర్ అశోక్ గుర్జాలే సంగీత దర్శకత్వంలో ప్రదర్శించిన వయోలిన్ సింఫనీ ఈ సదస్సుకు సంపూర్ణతను చేకూర్చింది. చెన్నై కీ బోర్డు కళాకారుడు కలైమామణి డాక్టర్ కె. సత్యనారాయణన్ చేసిన కీ బోర్డు విన్యాస ప్రదర్శన ప్రేక్షకులను కట్టి పడేసింది. సంగీత స్వరాల మహత్తు గురించి ఆయన చేసిన ఉపన్యాసం స్ఫూర్తినిచ్చింది. ముంబయి నుంచి వచ్చిన సీనియర్ కళాకారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి సేథ్ కూచిపూడి విలక్షణ అంశాలను ప్రస్తావిస్తూ జతి, శబ్ద పల్లవి, ఆరోహణ, అవరోహణ తదితర అంశాలను వివరిస్తుండగా ఔరంగాబాద్ కు చెందిన తన శిష్యులు బధిర కళాకారిణి లహరి పెద్దింటి, స్వరాళి భూపేష్ నర్తించారు. డాక్టర్ శైలజా దేశాయ్ బృందం కూచిపూడి (ముంబయి), అర్చన మిశ్రా కథక్ (కోల్ కతా), సోనాలి మొహంతి ఒడిస్సి (భువనేశ్వర్) నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మలేషియాకు చెందిన నాట్య గురు గీత గోవర్ధనం హజారే తన శిష్య బృందంతో కలసి ఆంధ్ర నాట్యం అద్భుతంగా ప్రదర్శించి కరతాళధ్వనులు అందుకున్నారు. రెండు రోజుల పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించి రక్తి కట్టించిన కళారత్న గాయత్రిరావును ఘనంగా సత్కరించారు. డాక్టర్ రాజారావు త్రిపురనేని, కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్. పి. భారతి, లయన్ పద్మావతి, డాక్టర్ శైలజా దేశాయ్ సమన్వయం చేశారు.



# సామాజిక బాధ్యతల గురించి అవగాహన కల్పించాలి

### రాష్ట్ర సేవికా సమితి అఖిల భారత కార్యకారిణి ప్రతినిధి మండలి సమావేశాలు



**హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్):** ఏ దేశ భవిష్యత్తు అయినా దాని జనాభాపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, జనాభా అసమతుల్యత అనేది ఒక తీవ్రమైన, సున్నితమైన సమస్య. భారతదేశంలో జనాభాను నియంత్రించడానికి అనేక దశాబ్ధాలుగా అమలు చేసిన వివిధ చర్యలు జనాభా పెరుగుదల రేటును గణనీయంగా తగ్గించాయి. అయితే, జనాభా కేవలం ఒక గణాంకం కాదు, అది ఒక సమాజం యొక్క గుర్తింపు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా అసమతుల్యత దాని గుర్తింపును నాశనం చేయడమే కాకుండా దాని ఉనికికే ముప్పుగా పరిణమిస్తోంది. హిందూ జీవన తత్త్వస్ఫూర్తితో అభివృద్ధి చెందిన అన్ని మతాల పట్ల గౌరవం, వసుధైక కుటుంబం వంటి సద్గుణాలతో భారతదేశానికి గుర్తింపు ఉంది. ప్రధానమంత్రి ఆర్థిక సలహా కమిటీ ప్రకారం, 1951లో 84.68 శాతంగా ఉన్న హిందూ జనాభా 2015 నాటికి 78.06 శాతానికి తగ్గింది. ముస్లిం జనాభా 1950లో 9.84 శాతం నుండి 2015 నాటికి 14.09 శాతానికి పెరిగింది. ఇతర సమూహాలలో వృద్ధి నామమాత్రంగానే ఉంది. వివిధ వర్గాల జనాభా నిష్పత్తులలో వస్తున్న మార్పులను బట్టి చూస్తే, జనాభా నియంత్రణ విధానాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోంది. హిందూ జనాభా క్షీణించిన రాష్ట్రాలను చూడటం ద్వారా భవిష్యత్తును సులభంగా ఊహించవచ్చు. మొత్తం కాశ్మీర్ లోయ, బెంగాల్, బీహార్, కేరళలోని కొన్ని జిల్లాలు మరియు అస్సాంలోని ముస్లిం-మెజారిటీ జిల్లాలలో మత సామరస్యం కుప్పకూలింది. ఈ అసమ తుల్యత అప్పటికే భారతదేశ సమగ్రతకు ముప్పుగా పరిణ మించి, 1947లో భారతదేశ విభజనకు దారితీసింది.

జనాభా అసమతుల్యత నిర్దిష్ట ప్రాంతాలలో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, భాష మరియు సామాజిక సామరస్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లోకి రోహింగ్యాలు మరియు బంగ్లాదేశీయుల అక్రమ చొరబాటు కూడా ఈ అసమతుల్యతకు ఒక ప్రధాన కారణం. ఇది స్థానిక పౌరుల ఉపాధి, భూమి మరియు సహజ వనరులపై ప్రభావం చూపుతుంది. జనాభా అసమతుల్యత అంతర్గత భద్రత, సార్వభౌమాధికారానికి ముప్పును పెంచుతుంది. అంతేకాకుండా, సంఖ్యాపరమైన ప్రభావాన్ని పెంచు కోవడానికి జరుగుతున్న ప్రయత్నాలు జనాభా అసమతుల్యతను మరింత పెంచుతున్నాయి. మతమార్పిడి మరియు లవ్ జిహాద్ కూడా జనాభా అసమతుల్యత నిష్పత్తిలో మార్పుకు కారణాలుగా పరిగణించబడు తున్నాయి. ఇది ఒక సున్నితమైన విషయం, దీని పరిష్కారం గురించి మనమందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ జనాభా అసమతుల్యత పట్ల హిందూ సమాజం కూడా మేల్కొనాలి. నేడు, ఉన్నత విద్యావంతులైన హిందూ యువత ఆర్థిక లాభం కోసం కుటుంబ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం, పిల్లల పెంపకం బాధ్యతలను తప్పించుకోవడం, పిల్లలు కనకపోవడం లేదా ఒక్క బిడ్డను మాత్రమే కనడం వంటి అనేక కారణాలు జనాభా క్షీణతకు దోహదపడుతున్నాయి. అంతేకాకుండా, ప్రభుత్వ విధానాల కారణంగా కొన్ని వర్గాలు పిల్లల జననాన్ని తగ్గిస్తుండగా, మరికొన్ని వర్గాల వారు ఒకటి కంటే ఎక్కువసార్లు వివాహం చేసుకుని ఎక్కువ మంది పిల్లలను కంటున్నారు. ఇది కూడా జనాభా అసమతుల్యతకు ఒక కారణం. సమాజంలో కుల వివక్షను సృష్టించడం, మత మార్పిడులను ప్రోత్సహించడం, హిందువులుగా గుర్తించు కోవడానికి నిరాకరించడం, మాతృత్వాన్ని పురోగతికి అడ్డంకిగా భావించడం, "డింక్" కుటుంబం వంటివి కూడా జనాభా అసమతుల్యతకు దోహదపడే అంశాలు. నేడు భారతదేశం ఒక యువ దేశం. రాబోయే 50 ఏళ్లలో, ఈ జనాభా వృద్ధాప్యానికి చేరుకుంటుంది. పిల్లలు పుట్టకపోతే, భారతదేశ యువ జనాభా తగ్గిపోతుంది. చొరబాట్లను నివారించడానికి సరిహద్దుల్లో కూడా తగిన ఏర్పాట్లు చేయాలి. విదేశీయుల అక్రమ ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలి. వారిని అడ్డుకోవడం, వారిని గుర్తించి, బహిష్కరించడం అన్ని ప్రభుత్వాలకు రాజ్యాంగపరమైన నైతిక బాధ్యత. సుప్రీంకోర్టుచే నియమించబడిన హజారికా కమిషన్ ఈశాన్య ప్రాంతం లో బంగ్లాదేశీయుల చొరబాటు ఫలితంగా 2047 నాటికి స్థానిక పౌరులు అల్పసంఖ్యాకులుగా మారిపోతారని స్పష్టంగా పేర్కొంది. హిందువుల పట్ల జిహాదీల దురాక్రమణ విధానం ఆ ప్రాంతాలలో అసమానతలను వేగంగా పెంచుతోంది. భవిష్యత్ సవాళ్ల గురించి మన భవిష్యత్ తరాలను మేల్కొల్పి, వారికి సరైన సమయంలో వివాహం, సంతానోత్పత్తి, సామాజిక బాధ్యతల గురించి అవగాహన కల్పించాలని రాష్ట్ర సేవికా సమితి సమాజానికి పిలుపునిస్తోంది. కుల లేదా వర్గ ఆధారిత రాజకీయాలకు బదులుగా, అన్ని వర్గాలలో విద్య, మహిళా సాధికారత మరియు ఆర్థికాభివృద్ధి ద్వారా సమాజాన్ని మేల్కొల్పి, సాధికారత కల్పిద్దాం. జనాభా అసమతుల్యతకు గల అన్ని కారణాలను గుర్తించి, ఈ తీవ్ర సంక్షోభం నుండి దేశాన్ని కాపాడటానికి చట్టపరమైన చర్యలు చేపట్టి, మన సామాజిక బాధ్యతలను నెరవేర్చాలి. భారతదేశంలో జనాభా అసమతుల్యత యొక్క కారణాలు మరియు పరిణామాలపై రాష్ట్ర సేవికా సమితి ప్రతినిధి మండలి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల కోసం ఏకరీతి జాతీయ జనాభా విధానాన్ని అమలు చేయాలని అన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వా లను కోరుతోంది. జనాభా అసమతుల్యత వల్ల తలెత్తే సమస్యలను తొలగించి, భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే ఏకరీతి పౌర స్మృతిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఈ అఖిల భారత కార్యకారిణి మరియు ప్రతినిధి మండలి ప్రభుత్వాన్ని కోరుతోంది.

### ఎల్‌బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

# జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ఎల్‌బీనగర్, జులై 27 (వన్‌నేషన్):** ఎల్‌బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర బి.సి.సంఘం జె.ఏ.సి.చైర్మన్ ముద్దగౌని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.



# TWJF కూకట్‌పల్లి అధ్యక్షుడుగా ఎన్నికైన ఎర్ర యాకన్నకు మాల మహానాడు సన్మానం

**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 27 (వన్‌నేషన్):** ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, తోటి విలేకరులకు అండగా నిలుస్తున్న జర్నలిస్ట్ ఎర్ర యాకన్నను మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ ఘనంగా సన్మానించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కూకట్పల్లి అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. జర్నలిజం విలువలను కాపాడుతున్నారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి సంకి ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ వెంకట రామారావు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



### భారతదేశపు మొట్టమొదటి మాథ్ బీ రియాలిటీ ఛాంపియన్‌షిప్ ను ప్రారంభించడానికి

# నోడ్విన్ గేమింగ్, రస్క్ మీడియాతో భాగస్వామ్యం కూడిన భాంజు

### దేశంలోనే మొట్టమొదటిసారిగా జరుగుతున్న ఈ పోటీ, గణితాన్ని అత్యంత ఉత్సాహభరిత వినోద అనుభవంగా మారుస్తూ, భారతదేశపు తదుపరి తరాన్ని సమస్యలను పరిష్కరించేవారిగా మారేందుకు ప్రేరేపిస్తుంది.

**బెంగళూరు, జులై 27 (వన్‌నేషన్):** ప్రపంచవ్యాప్త గణిత అభ్యాస వేదిక అయిన భాంజు, 7, 8, 9 తరగతుల విద్యార్థుల కోసం భారతదేశంలో మొట్టమొదటిసారిగా భారీ స్థాయిలో, రియాలిటీ-షో మాదిరి గణిత ఛాంపియన్‌షిప్ 'మ్యాథ్ బీ'ని ప్రారంభించడానికి నోడ్విన్ గేమింగ్, రస్క్ మీడియాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. యువ అభ్యాసకులు గణితాన్ని నిర్వహించే విధానాన్ని పునఃసృష్టించేందుకు రూపొందించిన ఈ కార్యక్రమం, పోటీ, కథనం, డిజిటల్ భాగస్వామ్యాన్ని అసాధారణమైన స్థాయిలో మిళితం చేస్తూ, విద్యా నైపుణ్యాన్ని ఒక జాతీయ వినోద కార్యక్రమంగా మారుస్తుంది.

సాంప్రదాయిక గణిత పోటీల్లాగా కాకుండా, మాథ్ బీ సరికొత్త ఫార్మాట్ ని పరిచయం చేస్తోంది, ఇందులో విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యాలతో రూపొందించిన ఒటిటి సిరీస్ లో సెలబ్రిటీ హోస్ట్ లు, న్యాయనిర్ణేతల ముందు పోటీపడతారు. మామూలుగా ప్రధానస్రవంతి క్రీడా, వినోద కార్యక్రమాల్లో వుండే ఉత్సాహం, దృశ్యమానతలతో గణిత ఆలోచనా విధాన్ని ఆకాంక్షాపూరితంగా, మేథస్సుని వేడుకచేస్తూ ఈ ఛాంపియన్ షిప్ సాగుతుంది. ఈ జాతీయస్థాయి పోటీలో ప్రవేశం ఉచితం, భారతదేశ వ్యాప్తంగా 7, 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చు. భంజు'స్ మాథ్అప్ ఆప్ ద్వారా విద్యార్థులు డిజిటల్ క్వాలిఫయర్ రౌండ్స్ లో పాల్గొనవచ్చు, ఇందులో అగ్రశ్రేణి ప్రదర్శన కనబర్చినవారు పురోగమించి, వర్చువల్ బూట్‌క్యాంప్స్ ద్వారా టెలివిజన్లో ప్రారమయ్యే ఛాంపియన్ షిప్ లో స్థానం సంపాదించుకుంటారు. విజేతకు భారతదేశపు తొలి మాథ్ బీ ఛాంపియన్ కీర్తికిరీటం దక్కుతుంది. అలాగే మిగతావారికి ఆకర్షణీయమైన బహుమతులు లభిస్తాయి.

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన మానవ కాలిక్యులేటర్ గా పేరుగడించిన, 'భాంజు' వ్యవస్థాపకుడు నీలకంఠ భాను, ఈ ప్రారంభోత్సవ సందర్భంగా మాట్లాడుతూ, "గణితాన్ని తరతరాలుగా ఆనందించే విషయంగా కాకుండా భయపడాల్సిన అంశంగానే చూస్తున్నారు. ప్రజా సంస్కృతి తాలూకు ప్రధాన స్రవంతిలోకి గణితాన్ని తీసుకురావడం ద్వారా మౌలికంగా ఆ దృక్పథాన్ని మార్చడానికే మ్యాథ్ బీని రూపొందించడం జరిగింది. సమస్యలను పరిష్కరించడంలో ఉండే ఉత్సాహాన్ని ప్రతి బిడ్డ ఆస్వాదించాలని, దేశంలోని అత్యంత ప్రతిభావంతులతో పోటీపడే అనుభవాన్ని వారు పొందాలని, గణితం అనేది కేవలం విద్యా విషయికమే కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక అద్భుత శక్తి అని వారు గ్రహించాలని మేము కోరుకుంటున్నాము" అన్నారు

# కవితమ్మకు పాదాభివందనం : మేడి నరేష్

### -మేడి నరేష్ ని నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జీగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత



**నకిరేకల్, జులై 27 (వన్‌నేషన్):** తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రంలోని మరికొన్ని 19 నియోజకవర్గలకు ఇంచార్జీలను ప్రకటించడం జరిగింది. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీగా మేడి నరేష్ ని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడి నరేష్ నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ గా ఎన్నికైన నేపథ్యంలో మాట్లాడుతూ నాపట్ల నమ్మకంతో ఇంత గొప్ప పదవి బాధ్యతలను అప్పగించిన తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ గారికి ప్రత్యేకంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. మరియు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను నకిరేకల్ నియోజకవర్గ ఎగరవేసి కల్వకుంట్ల కవితకు బహుమతిగా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తానని, తమదైన శైలిలో పోరాడతానని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గేది లేదని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కి, బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రక్షణ సేన పార్టీ రానున్న ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెప్పి జెండా ఎగురవేసి తీరుతామని మేడి నరేష్ శపథం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కవితమ్మ సారథ్యంలో 70 అసెంబ్లీ సీట్లను సాధించి అధికారాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. బడుగు, బలహీన ,బహుజన వర్గాల సమస్యలను జీవితాలను చదివిన మహానుభావురాలు కల్వకుంట్ల కవితమ్మ అని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం ప్రజల పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అభినేత్రి కల్వకుంట్ల కవితమ్మ గారి ఆదేశానుసారం తూచా తప్పకుండా క్రమశిక్షణతో విధివిధానాలకు పాటుపడతానని మేడి నరేష్ అన్నారు. బాధ్యతతో క్రమశిక్షణతో నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో గ్రామ గ్రామాన గడప గడప తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను పరిచయం చేసి తీరుతానని మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటుతామని అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కల్వకుంట్ల కవితమ్మ మేడి నరేష్ పై విశ్వసనీయత చాటుకున్నందుకు పాదాభివందనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# అమరావతి ప్రస్థానంలో శ్రామిక శక్తికి సెల్యూట్

**- ప్రజారాజధాని అమరావతి ప్రగతి ప్రస్థానంలో కార్మికులదే కీలక పాత్ర. - అమరావతి నిర్మాణంలో అలుపెరగక శ్రమిస్తున్న ప్రతి కార్మికుడికి సెల్యూట్!**



**వన్‌నేషన్:** అమరావతిలో 27వేల మంది కార్మికులతోను 5140 యంత్రాలతో పనులు హై స్పీడ్ లో పరుగులు. పెడుతున్నాయి. అమరావతి నిర్మాణం ఊపందుకుంది. అక్కడ మూడు షిఫ్టుల్లో కార్మికులు పనిచేస్తున్నారు. మొత్తం 27వేల మంది అమరావతి నిర్మాణ పనులు కార్మికుల శ్రమ,వారి దీక్ష, వారి ఏకాగ్రతతో శరవేగంగా సాగుతున్నాయి. ప్రస్తుతం రూ. 57,821 కోట్ల విలువైన భారీ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో రూ. 50,943 కోట్ల విలువైన పనులు ఇప్పటికే గ్రౌండ్ అయ్యాయి. ఇవన్నీ ప్రభుత్వ పనులే ప్రభుత్వ నిర్మాణాలతోపాటు ప్రైవేటు కంపెనీలు కూడా వాటికి కేటాయించిన స్థలాల్లో ప్రారంభిస్తున్నాయి. .. రెండు, మూడేళ్లలో విజుబుల్ డెవలప్‌మెంట్ ను అమరావతిలో ప్రజల ముందు ఉంచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. ఆ దిశగా శ్రామికులు రేయింబవళ్ళు అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకను గుణంగా కార్మికులు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును నిర్మిస్తున్నారు. వజ్రం లాంటి ఐకానిక్ టవర్ల నిర్మాణంలో కార్మికశక్తి తమ అనుభవాన్ని రంగరిస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాదాపు ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవంతో దేశంలోనే అత్యంత అనుభవజ్ఞులైన నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. పాలనలో తీసుకునే నిర్ణయాలు, దీర్ఘకాలిక ప్రణాళికలు, సంక్షోభాలను అవకాశాలుగా మలచే తీరుతో ఆయన ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు ఒక ఆధునిక నగరాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అమరావతి (Amaravati) ప్రాజెక్టును ప్రారంభించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో రాజధాని నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, అనుమతుల ప్రక్రియలకు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వచ్చింది. అదే సమయంలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారడంతో ప్రభుత్వం అనుకున్న వేగంతో పనులు ముందుకు తీసుకెళ్లలేకపోయింది.

### అమరావతి రాజధాని నిర్మాణకార్మికులకు భద్రత

అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో ఉన్నకార్మికులకు తగిన భద్రత ఇవ్వడంతోపాటు, ఆరోగ్యం వారి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థతోపాటు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి.ఈ సంస్థలతోపాటు రాష్ట్ర కార్మిక శాఖ కూడ వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నది.లేబర్ క్యాంపుల పరిసర ప్రాంతాలలో క్రమం తప్పకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన భోజనం అందించాలని కాంట్రాక్టు సంస్థలకు ఆదేశాలు జారీ చేశారు. కార్మికుల వైద్య అవసరాల కోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (PHC) ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేసి వైద్యులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాల నివారణకు క్యాంపు సైట్లలో హై-కెపాసిటీ వాటర్ మోటార్లు, నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. నిర్మాణ రంగంలో 'లాస్ట్ టైమ్ ఇంజరీ (LTI) లేని సురక్షితమైన పనిగంటలను నమోదు చేసేలా కార్మికులకు ముందస్తు భద్రతా శిక్షణ ఇచ్చారు. లేబర్ క్యాంపుల వద్ద సీసీటీవీ (CCTV) నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, కార్మికులకు రక్షణ కల్పించడానికి పోలీసు శాఖతో సమన్వయం చేస్తున్నారు. రాజధాని పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే పెట్టుబడులు పెరగడంతో పాటు భూముల విలువ కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందా. భవిష్యత్తులో ప్రభుత్వానికి అదనపు ఆదాయ వనరులు ఏర్పడటంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశం ఉంది. దేశంలోనే తొలిసారిగా దయాగ్రిడ్ టెక్నాలజీతో ఈభవనాల నిర్మాణంలో కార్మికులు శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారు.వారందరికి కార్మికశాఖ పక్షాన సెల్యూట్ . అమరావతిని రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో చంద్రబాబు ముందుకు సాగుతుండగా, ఈ ప్రాజెక్టు విజయమే ఆయన రాజకీయ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది.

వాసంశెట్టి సుభాష్-కార్మికశాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

**-జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా**




**న్యూఢిల్లీ, జులై 27 (వన్‌నేషన్):** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికే యులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన




"ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.

ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానేం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు నంబి పర్వతాలు వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు...

# ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో బీజేపీకి కొత్త ఊపు

**- 13 మంది నాయకులకు కీలక బాధ్యతలు -- క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు కార్యాచరణ ప్రారంభం - సామాజిక సేవ, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం: డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు**



**కూకట్‌పల్లి, జూలై 26 (వన్ నేషన్):** క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రతి బూత్‌ను పార్టీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో సంస్థాగత పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కు చెందిన 13 మంది పార్టీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలకు వివిధ మోర్చాలు, విభాగాలు, అనుబంధ కమిటీలలో కీలక బాధ్యతలను అప్పగిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్టీ జెండాలు, నినాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. నియామక పత్రాలను అందజేసిన అనంతరం డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే భారతీయ జనతా పార్టీకి అసలైన బలం అని అన్నారు. అలాంటి కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వడం పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు. బాధ్యతలు పొందిన ప్రతి నాయకుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో పని అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు







**కూకట్పల్లి ప్రతినిధి జూలై 27 (వన్ నేషన్):** సోమవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లో పర్యటించారు ప్రధానంగా.. కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ సర్వేనెంబర్ 18లో కెసిఆర్ ప్రభుత్వంలో మాజీమంత్రి కేటీఆర్ సహకారంతో నాలుగు ఎకరాల పైచిలుకు భూమిలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు ఉర్దూ మీడియం స్కూలు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి సహకారంతో 50 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ రేవంత్ సర్కార్ వచ్చాక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారు. కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ భూమికి చుట్టూరా ఫినిషింగ్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. వీలైనంత త్వరగా అధికారులు స్కూల్ నిర్మాణ పనులకు బడ్జెట్ కేటాయించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను నిర్మించాలని కోరారు. ప్రభుత్వం సహకారం అందించకపోతే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాల భవనాలను నిర్మిస్తామని ఎమ్మెల్యే మాధవరం అన్నారు. హైడ్రాధికారులు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని ఎవరైనా కబ్జాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. అదేవిధంగా చెరువుల అభివృద్ధికి సహకరిస్తున్న హైడ్రా కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతూ అభివృద్ధి చేస్తే కృతజ్ఞతలు చెబుతాం.. అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే మాత్రం ఊరుకునేది లేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సభియా గౌసుద్దీన్.. మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ఎం, లింగాల ఐలయ్య, పిల్లి తిరుపతి, జిలాని, నూర్ ఖాన్, మోయిజ్, రియాజ్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

## ఒక గంటలో 60,352 ఎర్రచందనం మొక్కలు నాటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన

# సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్




హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్): పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి మరియు ఎర్రచందనం సాగు ప్రోత్సాహంలో మరో చారిత్రాత్మక ఘట్టాన్ని సృష్టిస్తూ సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్రతిష్టాత్మక Guinness World Recordను సొంతం చేసుకుంది. 2026 జూలై 26న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒడూరులో, సంస్థ వ్యవస్థాపకులు శ్రీ చామకూరి శ్రీనివాసరావు గారి నాయకత్వంలో నిర్వహించిన మహా వృక్షారోపణ కార్యక్రమంలో "ఒక గంటలో అత్యధిక ఎర్రచందనం మొక్కలను బృందంగా నాటిన ఘనత" సాధించి ప్రపంచ ప్రఖ్యాత Guinness World Recordను కైవసం చేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో నమోదైన ప్రపంచ రికార్డులో 30,000 మొక్కలు మాత్రమే ఒక గంటలో నాటగా, సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఆ రికార్డును భారీ తేడాతో అధిగమిస్తూ కేవలం ఒక గంటలో 60,352 ఎర్రచందనం మొక్కలను నాటి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ విజయంతో సంస్థ ప్రపంచ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును చాటుకుంది. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ (సేల్స్) శ్రీ కె.ఎస్.వి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, "ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కేవలం ఒక




ప్రపంచ రికార్డు మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణకు, హరిత భారత నిర్మాణానికి, ఎర్రచందనం సాగు ప్రోత్సాహానికి మా సంస్థ చేస్తున్న కృషికి ప్రపంచ స్థాయిలో లభించిన గుర్తింపు. భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలతో సమాజానికి సేవ చేయడానికి మా సంస్థ కట్టుబడి ఉంది" అని తెలిపారు. సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎర్రచందనం సాగును ప్రోత్సహిస్తూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం, నాణ్యమైన మొక్కలు, నిర్వహణలో సహకారం అందిస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను కల్పించే దిశగా కృషి చేస్తోంది. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనతో సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎర్రచందనం సాగు, హరితాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ రంగాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్
K.S.V. Raghavendra rao President ( Sales)
సాయి ప్రాపర్టీస్ అండ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

# కర్నూలు జిల్లాలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**-SFI, Bc,Sc st,mainorty విద్యార్థి, యువజన సమాఖ్య విద్యారంగ సమస్యలను పరిష్కరించలేని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన అడ్డుకుంటాం**



కర్నూలు, జులై 27 (వన్‌నేషన్): జిల్లాలోని కర్నూలు,ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రాంతాలలో విద్యారంగ సమస్యలు పట్టించు కోని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను అడ్డుకుంటామని దీజ రాజ రా మైనారిటీ విద్యార్థి యువజన సమాఖ్య , రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ నాయుడు , ఖూఖీ× విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ ఈనెల 29న కర్నూలు జిల్లా ఆదోని పర్యటనకు వస్తున్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు పశ్చిమ ప్రాంతంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఆదోని గడ్డపై అడుగు పెట్టాలని , ఎన్నికల ముందు యువగల్లం పాదయాత్రలో భాగంగా పశ్చిమ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ,మా ప్రభుత్వం వచ్చాక పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని చెప్పిన నారా లోకేష్ గారు, అధికారంలోకి వచ్చాక ఆయన మాత్రమే విద్యా శాఖ మంత్రి అయ్యాడని, ఈ ప్రాంతంలో ఉండే సమస్యలు అలాగే ఉండిపోయాయని, ఈ వలసలను చూసి చలించిపో యానన్న నారా లోకేష్ ఈ ప్రాంతంలోని అనేక కుటుంబాలు తమ పిల్లలను చదివించుకోలేక సరియైన హాస్టల్ వసతులు లేక ఇప్పటికీ తమ పిల్లలను వెంటబెట్టుకొని ఇతర ప్రాంతాలకు వలసలు వెళు తున్నారని సంగతి కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు పశ్చిమ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు అదనంగా ప్రతి మండలానికి మరో కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఏర్పాటు చేయాలని అనేకసార్లు ప్రభుత్వాలకు విన్నవించుకున్న మా ప్రాంతం వెనుకబాటుకు గురి అవుతున్న కూడా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని , ఆదోని పట్టణంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎమ్మిగనూరు పట్టణంలో మహిళ డిగ్రీ కళాశాల మరియు బీసీ ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో త్వరగా పూర్తిచే యాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం లో ఏర్పాటు చేయాలని, జిల్లాలోని విద్యారంగా సమస్య లు పరిష్కరించిన తర్వాత పర్యటనకు రావాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యన్,సందీప్, మధు, ఇమ్రాన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం పెగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' విస్తరణ







హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్): భారతదేశంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఉన్న గౌలీదొడ్డిలో గల అన్వయ కన్వెన్షన్ లో నిర్వహించిన పెగాఇన్నోవేట్ వేదికగా 'యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్' (యూఏపీ) విస్తరణకు శ్రీకారం చుట్టింది. ఇందు కోసం 'స్మార్ట్‌బ్రిడ్జ్'తో పాటు 'ఏఐ4ప్రాసెస్', 'ది స్కిల్ ఎన్‌హాన్సర్స్', 'టింకర్ లెర్నింగ్'తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా విద్యార్థులకు పెగా బ్లూప్రింట్, జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఇంజనీరింగ్, ఉద్యోగానికి అవసరమైన మానవ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి పెగాసిస్టమ్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ & హెడ్ ఆఫ్ మార్కెటింగ్ డాన్ షూర్‌మ్యాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ ఇది బలవంతంగా ముందుకు తీసుకెళ్తున్నది కాదన్నారు. ఈ సందర్భంగా ది స్కిల్ ఎన్‌హాన్సర్స్ వ్యవస్థాపకుడు హీరేష్ దూబే మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం పెగా ప్రాడక్ట్ నైపుణ్యాలను, టీఎస్‌ఈ లెర్నింగ్ డిజైన్ సామర్థ్యాలతో అనుసంధానిస్తుందన్నారు. ఇది అత్యాధునిక సాంకేతికతను, శిక్షణా విధానాలను మిళితం చేసి విద్యార్థులకు ప్రయోజనాన్ని చేకూరుస్తుందని తెలిపారు. వారిని పరిశ్రమకు సిద్ధం చేస్తుందన్నారు. ఆగస్టు 2026లో ప్రారంభం కానున్న ఈ ప్రోగ్రామ్ మొదటి సంవత్సరంలో 5000 మంది విద్యార్థులను లక్ష్యంగా ఎంచుకుంది. ఆ తర్వాత 50 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో 800 నుంచి 1,000 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఈ శిక్షణను విస్తరించనుంది. దీర్ఘకాలిక భాగస్వామ్యాలుగా రూపొందించబడిన ఈ ఒప్పందాలు, యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌ను ఏడాదికి ఏడాది బలోపేతం చేస్తూ భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా భవిష్యత్తు నైపుణ్యాలు కలిగిన వర్క్‌ఫోర్స్‌ను తీర్చిదిద్దడానికి తోడ్పడతాయి.

పెగాసిస్టమ్స్ గురించి ఏ సంస్థ కూడా ఏమాత్రం పొరపాటు చేయడానికి వీల్లేని కీలకమైన ప్రక్రియలను, నిర్ణయాలను పునర్నిర్మించడానికి, నిర్వహించడానికి, ఆధునీకరించడానికి అవసరమైన ప్లాట్‌ఫారమ్‌ను పెగా అందిస్తుంది. అత్యంత కీలకమైన కార్యకలాపాలు సురక్షితంగా, విస్తరణకు అనువుగా, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చూడటానికి ఏఐని ఆర్కిటెక్చర్‌తో అనుసంధానిస్తారు. 1983 నుంచి ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు తమ డిజిటల్ పరివర్తన ఆకాంక్షలను సుస్థిరమైన ఫలితాలుగా మార్చుకోవడానికి పెగాను విశ్వసిస్తున్నాయి. మార్పు కోసం నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారా? అయితే, www.pega.com ని సందర్శించండి. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# ప్రజాస్వామ్యాన్ని బలోపే తం చేసే దిశగా అడుగులు:

**ఓటర్ల సవరణపై ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన తుంగతుర్తి రవి**



మేడిపల్లి /జూలై 28 / వన్ నేషన్ : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్, మేడిపల్లి సాయిప్రియ నగర్ (రోడ్ నెం. 1)లో సమగ్ర ఓటర్ల సవరణ (SSR) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, ఫారాల నింపడంలో సహాయపడేం దుకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడు తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఓటర్ల జాబితా లో మార్పులు, చేర్పులు చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఫారాలు నింపడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు, ప్రత్యేకించి వృద్ధులు మరియు కొత్త ఓటర్లకు సహాయం అందించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, డివిజన్ పరిధిలోని పలు కాలనీల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ దరఖాస్తులను బీఎల్ఓ (BLO) లకు సమర్పించారని వెల్లడించారు. ఈ ప్రక్రియలో ఓటర్లకు ఎంతో ఓపికగా సహకరిస్తున్న అధికారులు, బీఎల్ఓలు మరియు బీఎల్ఏ లకు రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ సర్ ఇంచార్జిలు బాల్ రెడ్డి, సత్యనారాయణ, కోమలత, రాకేష్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సుదర్శన్ రెడ్డి, అమర్ నాథ్, వెంకటేష్ గౌడ్, ప్రణయ్, ఎన్.ఎన్.కె. దుర్గ, తండా పరమేశ్వరి, శ్రీలత, సరిత తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం హెడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్,ఎన్ అశోక్



యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 27, (వన్ నేషన్): ఉస్మానియా విశ్వవిద్యా లయం రాజనీతిశాస్త్ర విభాగనికి హెడ్ గా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ శ్రీలత మేడంకు పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్న డాక్టర్ ఎం అశోక్ ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కురిషిద్ మియా,డాక్టర్ వెంకటేశం కల్తి, ఎర్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు





హైదరాబాద్, జులై 27 (వన్‌నేషన్): సికింద్రాబాద్ బోయిన్పల్లి హస్మత్ పెట్ చెరువు పక్కన గల వాకర్స్ కొరకు ఏర్పాటు చేసిన స్థలంలో పార్కింగ్ చేసిన వాహనాలను తొలగిస్తున్న అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు

# వైద్య రంగంలో సమూల మార్పుల కోసం మేధోమథనం

**దిగ్విజయంగా ముగిసిన 'తెలంగాణ హెల్త్‌కేర్ పాలసీ' సింపోజియం**





హైదరాబాద్/ జులై 26 / వన్ నేషన్: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య రంగంలో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా, వైద్య నిపుణులు మరియు మేధావులతో నిర్వహించిన 'తెలంగాణ హెల్త్‌కేర్ పాలసీ' సింపోజి యం హైదరాబాద్‌లోని నారాయణగూడ కేశవ మెమోరియల్ ఆడిటరియం లో ఆదివారం అత్యంత ఘనంగా ముగిసింది. రాష్ట్ర ఆరోగ్య విధానాల రూపకల్ప న, వైద్య రంగంలో ఎదురవు తున్న సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఈ సదస్సులో సమగ్రంగా చర్చించారు.బీజేపీ స్టేట్ మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య రంగానికి చెందిన ప్రముఖు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నిర్వ హించిన 'ధన్వంతరి ఎక్సలె న్స్ అవార్డ్స్' ప్రదానోత్సవం కార్యక్రమానికి ప్రధాన ఆకర్ష ణగా నిలిచింది. వైద్య వృత్తి లో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తూ, సమాజానికి గొప్ప ఆరోగ్య సేవలను అందిస్తున్న ఉత్తమ వైద్యు లను ఈ వేదికపై గుర్తించి సత్కరించారు.ఈ కార్యక్ర మంలో భాగంగా, వైద్య రంగంలో విశేష సేవలందిం చినందుకు గాను మాజీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కో-కన్వీనర్ డాక్టర్ భాస్కర్ రావు కనతాలకు ప్రతిష్ఠాత్మక 'ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు'ను ప్రదానం చేశారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు హాజరై వారి చేతుల మీదుగా డాక్టర్ భాస్కర్ రావుకు ఈ పుర స్కారాన్ని అందజేశారు. అదేవిధంగా, వైద్య వృత్తిలో రాణిస్తున్న ఇతర ప్రముఖు లకు కూడా అవార్డులను అందజేసి వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ఆరోగ్య విధానాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నాణ్యమైన వైద్య సేవలను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేయడమే తమ ఏకైక లక్ష్యమని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, ఆరోగ్య రంగ నిపుణులు మరియు వైద్య వృత్తికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త 'విజన్'...

**- అట్టహాసంగా ఆవిష్కృత మైన 'విజన్ ఏ కె ఆర్ ' గేటె డ్ కమ్యూనిటీ బ్రోచర్... - బ్రోచర్ ను ఆవిష్కరించిన మాజీ మేయర్ అమర్ సింగ్**





మేడిపల్లి । జూలై 27 । వన్ నేషన్: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో అత్యంత ప్రతి ష్ఠాత్మకంగా నిర్మితమవుతు న్న "విజన్ ఏ కె ఆర్ - 2 & 3 బి హెచ్ కె గేటెడ్ కమ్యూని టీ హోమ్స్" ప్రాజెక్ట్ బ్రోచర్‌ను పీర్జాదిగూడ మాజీ మేయర్ శ్రీ అమర్ సింగ్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో అమర్ సింగ్ మాట్లాడుతూ, నేటి కాలం లో సామాన్యులకు సొంతిం టి కలను నిజం చేసుకోవ డం ఒక గొప్ప లక్ష్యమని, అటువంటి కలలను సాకా రం చేసే దిశగా 'విజన్ ఏ కె ఆర్' ప్రాజెక్ట్ అడుగులు వేయడం ఎంతో అభినందనీ యమని కొనియాడారు. నాణ్యమైన నిర్మాణం మరి యు ఆధునిక సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ ప్రాజెక్ట్, భవిష్య త్తులో ప్రజలకు ఆదర్శవం తమైన నివాసంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజ కలలకు చిరునామాగా, నాణ్యతకు నిదర్శనంగా విజన్ ఏ కె ఆర్ నిలవాలి" అని తన ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులకు అను గుణంగా, కస్టమర్ల నమ్మకా న్ని గెలుచుకుంటూ ఈ ప్రాజెక్ట్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో దూసుకుపోవా లని ఆయన ఆకాంక్షించా రు. ఈ ప్రాజెక్ట్ రూపకర్తలకు, యాజమాన్య బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శుభాకాం క్షలు అందించారు. ఈ కార్య క్రమంలో ప్రాజెక్ట్ ప్రతినిధు లు, స్థానిక ప్రముఖులు మరియు పలువురు ముఖ్య అతిథులు పాల్గొని ప్రాజెక్ట్ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## శామ్‌సంగ్ ఇండియా సరికొత్త ఫోల్డబుల్స్ - Galaxy Z Fold8 Ultra, Fold8, Flip8 లను విడుదల



**ఆకర్షణీయమైన ఆఫర్లతో ప్రీ-ఆర్డర్లు ప్రారంభం**

గురుగ్రామ్, జూలై 27 । వన్ నేషన్: శామ్‌సంగ్ తన సరికొత్త Galaxy Z ఫోల్డబుల్ సిరీస్ ఇప్పుడు భారతదేశంలో ప్రీ-ఆర్డర్‌కు అందుబాటులో ఉందని ప్రకటించింది. ఈ శ్రేణిలో లీనమయ్యే వీక్షణ అనుభవం కోసం రూపొందించిన Galaxy Z Fold8, అధునాతన ప్రొడక్టివిటీ మరియు సృజనాత్మకత కోసం రూపొందించిన Galaxy Z Fold8 Ultra, అలాగే శామ్‌సంగ్‌లోనే అత్యంత సన్నని ఫ్లిప్ ఫోన్ Galaxy Z Flip8 ఉన్నాయి. ఏడు తరాల ఫోల్డబుల్ ఆవిష్కరణల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన ఈ కొత్త సిరీస్, Galaxy AI శక్తితో పనిచేస్తుంది. ఇందులోని Gemini ఇంటెలిజెన్స్ కస్టమర్లు తక్కువ దశల్లోనే పనులను పూర్తి చేసుకునేలా సహాయపడుతుంది. అదే సమయంలో, పారదర్శకత, గోప్యత మరియు కస్టమర్ల నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మరింత తెలివైన AI అనుభవాన్ని అందిస్తుంది. "గత ఏడు తరాలుగా మా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు లభిస్తున్న విశేష ఆదరణ, ఫోల్డబుల్ విభాగంలో శామ్‌సంగ్ అగ్రస్థానాన్ని, నాయకత్వాన్ని మరోసారి నిరూపిస్తోంది. ప్రత్యేకమైన డిజైన్‌తో పాటు, ప్రొడక్టివిటీ మరియు సృజనాత్మకతను మరింత మెరుగుపరిచే వ్యక్తిగతీకరించిన Galaxy AI అనుభవం కోసం కస్టమర్లు శామ్‌సంగ్ ఫోల్డబుల్ డివైజులను ఎంచుకుంటున్నారు.

# ప్రజావాణికి (136) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా, జులై 27 (వన్‌నేషన్): సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--54, ఇతర శాఖలు -82 , మొత్తం 136 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి , కిరణ్మయి జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పౌరుల ప్రాథమిక బాధ్యత: మాజీ మేయర్ అమర్ సింగ్

**- 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరుకు భరోసా; - మేడిపల్లిలో ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించిన మాజీ మేయర్**



మేడిపల్లి /జులై 27 /వన్ నేషన్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమై న ఆయుధమని, అర్హులైన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకో వాలని మేడ్చల్ మాజీ మేయర్ అమర్ సింగ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9 మరియు 10వ డివిజన్లలో (పీర్జాదిగూడ - మేడిపల్లి) నిర్వహించిన 'సర్' (ఓటరు నమోదు) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరును కలిసి వారికి పార్టీ తరపున భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ఓటు హక్కును పొందేందుకు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం, పార్టీ శ్రేణుల సహకారంతో సేకరించిన ఓటరు దరఖాస్తులను స్థానిక బూత్ లెవల్ అధికారులకు (BLO) అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది పలుకుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా సర్ పరిశీలకులు సత్యం, బాల్‌రెడ్డి, పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, యువజన మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ**



ఎల్బీనగర్, జులై 27/ వన్ నేషన్: ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి వారికి చీరలను, బియ్యం అందజేశారు.అలాగే ఎస్.ఎఫ్.ఐ. సిబ్బందికి బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి, చేర్కు ప్రశాంత్ గౌడ్, తూర్పటి చిరంజీవి, సతీష్ యాదవ్, పల్లె సీతారాములు, కోలన్ చంద్రశేఖర్ ఆజాద్, శిల్పా రెడ్డి, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నరేందర్ గౌడ్, చిత్రాల జగదీష్, రమేష్ రాజు, శంకర్, రాహుల్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్,వెంకటరమణ,నరేష్‌తో పాటు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపి ఎస్సీ మోర్చా నూతన అధ్యక్షులుగా ఆశంగారి సురేష్ నియామకం



తేదీ 26/06/2026 వ రోజున ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా నియమిస్తూ డివిజన్ బిజెపి అధ్యక్షులు చిన్న గాలోల్ల రాజు లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నాకు ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని డివిజన్లో ఉన్న దళితులు మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తానన్నారు. డివిజన్లో ఉన్న ఎస్సీలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి కొట్లాడుతానని అన్నారు. అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్యాన్ని సాధించే నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీలో పనిచేయ డం చాలా సంతోషం అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తాం అన్నారు.